

వైవీయూకు నూతన బస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులకు సౌకర్యార్థంగా నూతన బస్సును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సమకూర్చింది. బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్, జనరల్ మేనేజర్ బి.ఎస్. అనంత పద్మనాభరావు, రీజనల్ మేనేజర్ పి శ్రీదేవి యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రూ.22 లక్షల నిధులతో కొనుగోలు చేసిన నూతన బస్సును చైర్మన్, విసి ప్రారంభించారు. వైవీయూ అధికారులు, సిబ్బంది కొందరు బస్సులో క్యాంపస్‌లో ప్రయాణించారు. విద్యాలయ సౌకర్యార్థం బస్సును సమకూర్చిన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్, రీజినల్ మేనేజర్, మేనేజర్లకు విశ్వవిద్యాలయం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సుబ్బారెడ్డి, హరి నారాయణ, బోధన బోధనేతర సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఓటర్ల గణన లెక్కింపు

15,80,955 మందిగా గుర్తింపు

కడపలో అధికం, కమలాపురం స్వల్పం

మహిళలదే అగ్రస్థానం



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని ఓటర్ల గణన జాబితా విడుదలైంది. ముసాయిదా జిల్లా ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ బుధవారం రాత్రి విడుదల చేసింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వారీగా ఓటర్లను లెక్కించింది. జిల్లాలో 15,80,955 ఓటర్లు ఉన్నట్లు గుర్తించింది. అత్యధికంగా కడప, అత్యల్పంగా కమలాపురం నియోజకవర్గంలో ఓటర్ల ఉన్నట్లు తేల్చింది. కడప అసెంబ్లీ పరిధిలో 2,58,743 ఓటర్లలో 1,26,685 మంది పురుషులు, 1,31,959 మంది మహిళలు, 99 టాన్స్‌జెండర్లు, 86 మంది సర్వీస్ ఓటర్లలో 79 మంది పురుష సర్వీస్ ఓటర్లు, ఏడు గురు మహిళా ఓటర్లు ఉన్నారు. బద్వేల్ రిజర్వ్ నియోజకవర్గ పరిధిలో 2,11,080 మంది ఓటర్లలో 1,05,882 మంది పురు షులు, 1,05,179 మంది మహిళలు, 22 మంది ట్రాన్స్‌జెండర్లు, 971 మంది సర్వీస్ ఓటర్లలో 948 మంది పురుషులు, 23 మంది మహిళలు ఉన్నారు. పులివెందుల అసెంబ్లీ పరిధిలో 2,23,326 మంది ఓటర్లలో పురుషులు1,0,9505 మంది పురుషులు, 1,13,805 మంది మహిళలు, 15 మంది ట్రాన్స్‌జెండర్లు, 403 సర్వీస్ ఓటర్లలో 399 మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కమలాపురం అసెంబ్లీ పరిధిలో 1,95,828 మంది ఓటర్లలో 96, 518 మంది పురుషులు, 99,278 మంది మహిళలు, 32 మంది ట్రాన్స్ జెండర్లు, 230 సర్వీస్ ఓటర్లలో 225 మంది పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ పరిధిలో 2,44,124 ఓటర్లలో పురుషులు 1,19,588 మంది, 1,24,511 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్లు, 259 మంది సర్వీస్ ఓటర్లలో 264 మంది పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిధిలో2,40,048 మంది ఓటర్లలో 1,17,353 మంది పురుషులు, 1,22,646 మంది మహిళలు, 49 మంది ట్రాన్స్‌జెండర్లు, 143 మంది సర్వీస్ ఓటర్లలో 141 పురుషులు, ఇద్దరు మహిళా ఓటర్లు ఉన్నారు. మైదుకూరు అసెంబ్లీ పరిధిలోని 2,0, 7,806 మంది ఓటర్లలో పురుషులు 1,0 2,862 మంది, మహిళలు 1,04,932 మంది ఓటర్లు, 12 మంది ట్రాన్స్‌జెండర్లు, 285 మంది సర్వీస్ ఓటర్లలో 277 మంది పురుషులు, ఎనిమిది మంది మహిళా ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలిస్తే పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లు తేలింది. ఓటర్ల జాబితాలో 7,78,939 మంది పురుషులు ఉండగా, మహిళా ఓటర్లు 8,02,308 మంది, 254 మంది ట్రాన్స్‌జెండర్లు, 2387 మంది సర్వీస్ ఓటర్లలో పురుషులు 2,333 మంది ఉండగా, 54 మంది మహిళా ఓటర్లు ఉండడం గమనార్హం.

పసుపు సాగు తగ్గుముఖం

- పెరుగుతోన్న పెట్టుబడి
- మద్దతు ధరలు లేకపోవడం ప్రధాన కారణం

ప్రజాశక్తి -చాపాడు

దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల్లో పసుపు ఒకటి. దేశీయ వినియోగంతో పాటు కొన్ని వేల టన్నులను విదేశాలకు ప్రతి సంవత్సరమూ ఎగుమతి చేయడంతో పాటు, మందుల తయారీలో, రంగులలో, సౌందర్య సాధనాలలో, అధికంగా ఉపయోగిస్తారు. భారతీయ సంస్కృతిలో పసుపునకు మంచి స్థానం ఉంది. ప్రతి కార్యక్రమంలో పసుపును తప్పక వాడతారు. పసుపు సాగులో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. పసుపు ఉత్పత్తిలో 80 శాతం వరకు మన దేశానిదే. దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వాటా మన ఆంధ్రప్రదేశ్ ది. మన రాష్ట్రంలో గతంలో సుమారు 16 800 హెక్టార్లలో పసుపు సాగు చేస్తూ 146000 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించేవారు . అదీ కడప, గుంటూరు జిల్లాల్లో ముఖ్యంగా పసుపు సాగు సాగు చేసేవారు. జిల్లాలోని 21 మండలాల్లో 12500 ఎకరాల్లో రైతులు సాగు చేసేవారు. గత రెండు సంవత్సరాల కిందట ఉమ్మడి కడప జిల్లాలో అధి విస్తీర్ణంలో సాగు చేశారు. ప్రతి ఏడాదీ సాగు ఖర్చులు పెరగడం దిగుబడి తగ్గడంతో జిల్లాలో ఏటా వందల ఎకరాలు పసుపు సాగు తగ్గుతూ ఉంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 6500 ఎకరాల్లో మాత్రమే పసుపు పంట సాగైంది. ముఖ్యంగా మైదుకూరు, దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలంలో సాగుకు రైతులు అనాసక్తి చూపుతున్నారు.ేకంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిఎపి వారు పసుపు పంటకు కనీస మద్దతు ధర ,గిట్టుబాటు ధర నిర్ణయించడం లేదు. జిల్లాలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో పసుపు పంటకు మార్కెట్ సౌకర్యం ఉంది. మన రాష్ట్రంలో మన జిల్లాతో పాటు దుగ్గిరాల మార్కెట్ యార్డులో అమ్మకాలు నిర్వహిస్తారు. ధరల నిర్ణయం పూర్తిగా వ్యాపారస్తులదే. పసుపు గ్రేడింగ్ అధికారులు మాత్రం నామమాత్రంగా అందుబాటులో ఉంటున్నారు. సరైన గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు నిల్వ సౌకర్యం అందుబాటులో లేదు. గత ఏడాది ప్రభుత్వం రూ. 6500 గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వ ఆధ్వర్యంలో పసుపు పంటను కొనుగోలు చేశారు .ఈ ఏడాది రైతులే స్వచ్ఛందంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దువ్వూరు మండలంలో పసుపు పంట సాగును గమనిస్తే 2018 - 2019లో 2500 ఎకరాలు మండలంలో పసుపు పంట సాగు చేయగా ,2019- 2020లో 1800 ఎకరాలు సాగు చేశారు. 2020-2021లో 900 ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 550 ఎకరాలు పసుపు పంట సాగు అయినట్లు ఉద్యానవన శాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లెల్ల, కానగూడూరు ,పెద్ద జొన్నవరం, రామ సాయి నగర్, గుడిపాడు, భీమునిపాడు, రామాపురం, వెంకు పల్లి ,సి.ఎస్ పల్లి ,మది రేపల్లె, సంజీవ రెడ్డి పల్లిల్లో ప్రతి సంవత్సరమూ పసుపు పంట తగ్గుతూ వస్తుందని ఉద్యానశాఖ అధికారులు తెలుపుతున్నారు. పసుపు పంట దిగుబడి తగ్గడం, గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయని అందువల్లనే వేరే పంటలపై మొగ్గుచూపుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. 2019- 20లో పసుపును క్వింటా రూ.6850 ధరతో ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ప్రస్తుతం పండిన పంటకు మద్దతు ధర ప్రకటించలేదని ప్రభుత్వం కొనుగోలు చేయలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఒక సంవత్సరం కొనుగోలు చేసి తర్వాత కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్‌లో వ్యాపారులు రూ.4500 కొనుగోలు చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పసుపు పంట సాగు చేసే నష్టాల్లో కూరుకు పోవడంతో ఎందుకని రైతన్నలు చూపలేదని తెలుస్తోంది .ఇప్పటికైనా ప్రభుత్వం మద్దతు ధర రూ.9 వేల నుండి పదివేల వరకు కేటాయించాల్సిందిగా పసుపు పండించే రైతులు కోరుకుంటున్నారు.



సాగు ఖర్చులు అధికమవుతున్నాయి



పసుపు పంట సాగుకు ఎకరాకు రూ. 80 వేల నుంచి లక్ష వరకు ఖర్చు అవుతున్నాయి.దిగుబడి మాత్రం 30 నుంచి 35 క్వింటాళ్ల మాత్రమే వస్తుంది. ప్రస్తుతం ఉన్న ధరలకు సాగు ఖర్చులు కూడా రావడం లేదు. రూ. 10,000 వరకు పసుపు పంటకు ధరలు ఉంటే ఖర్చులు పోను కాస్త మిగులుతుంది .ప్రభుత్వం పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.

-చంద్ర ఓబుళరెడ్డి, రైతు, సీతారామపురం.

ధరలు లేక సాగు చేయడం లేదు



గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాలలో పసుపు పంటను సాగు చేసే వారం .ప్రతి ఏడాదీ గిట్టుబాటు ధర లేక నష్టాలు మిగులుతున్నాయి. పసుపు పంట సాగు విరామం ఇస్తున్నాం. పసుపు పంట ఏడాదిపాటు సంరక్షించుకోవాల్సిన అవసరముంది. గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇతర పంటలపై ఆధార పడుతున్నాం.

-మనోహర్‌రెడ్డి, చాపాడు.

అటవీ అధికారుల సేవలు వెలకట్టలేనివి : కలెక్టర్



అమరవీరుల స్థూపానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - కడప

పర్యావరణ సమతుల్యంలో అడవులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, వాటిని రక్షించడంలో అటవీ శాఖ అధికారుల సేవలు ఎనలేనివని కలెక్టర్ వి. విజయ్‌రామరాజు కొనియాడారు. గురు వారం జిల్లా అటవీ అధికారి కార్యాల యంలో రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అడవు లను సంరక్షించుకోవడంలో అటవీ శాఖ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. విధి నిర్వ హణలో ప్రాణ త్యాగాలు చేసిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఎస్‌పి అన్బురాజన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణాన్ని కాపా డాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ అధికారులకు అమరవీరుల దినోత్సవ సందర్భంగా నివాళులర్పించడం వారి కుటుంబాలకు గౌరవం కల్పించడమేనన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఎర్ర చందనం స్మగర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన బి.అశోక్ కుమార్ (ప్రొటెక్షన్ వాచర్)తల్లి భాను మతిని కలెక్టర్ సత్కరించారు. అంతకుముందు అటవీ శాఖ అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పిం చారు. అనంతరం అమరవీరుల సంస్మరణకు ప్రతీకగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ, నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, డీఎఫ్‌ఒ సందీప్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ తుషార్ డూడి,సోషల్ ఫారెస్ట్ డిఎఫ్‌ఒ నాగా ర్జున రెడ్డి, స్క్వాడ్ డిఎఫ్‌ఒ గురు ప్రభాకర్, జిల్లా ఫారెస్ట్ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ , బీట్ అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జడ్‌పి చైర్మన్, గ్రంథాలయ చైర్‌పర్సన్

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

కడప అర్బన్ :గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్ నాథరెడ్డి, మేయర్ సురేష్‌బాబు, గ్రంథాలయ చైర్ పర్సన్ ఉషారాణి పిలుపునిచ్చారు. గురువారం మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విలేకరుల సమావేశం చైర్పర్సన్ ఉషారాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల ముగింపు వేడుకలు ఐఎంఎ హాలులో నిర్వహిస్తామని చెప్పారు. గ్రంథాలయ సెస్ ద్వారా రూ. 2 కోట్లు వసూలు చేశామని తెలిపారు. ఇంకా నాలుగు కోట్లు రావాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్, అసిస్టెంట్ లైబ్రరీన్ బాబ్జి, వైసిపి నాయకులు వేల్పుల రామలింగారెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సన్మానం

కడప అర్బన్ : నగరంలోని జెకె యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సన్మానం గురువారం జెకెయూత్ కార్యాలయంలో కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ హాజరయ్యారు. కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా,పలు స్వచ్ఛంద సభ్యులు వాహిద్, అబ్బాస్, బుల్లెట్ గౌర, ఆటో యూనియన్ నాయకులు జాకీర్ పాల్గొన్నారు.



సంస్థ ప్రతినిధి సన్మానిస్తున్న అఫ్జల్‌ఖాన్

నకిలీ పురుగుమందుల తయారీదారులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

పెండ్లిమర్రిలో వెల్లటూరు కేంద్రంగా నకిలీ పురుగుమందుల తయారీ చేస్తున్న వారిని అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిలీ, నిషేధిత బయో కెమికల్స్ మందులు అమ్ముతున్నా మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం చాలా శోచనీయమని పేర్కొన్నారు. క్రయ విక్రయాలను, స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు తరచూ దుకాణాలను తనిఖీ చేసి ఏయో మందులు ఉన్నాయో, రైతులకు ఎలాంటి మందులు విక్రయిస్తున్నారో, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలం చెందారని పేర్కొన్నారు. వెల్లటూరు కేంద్రంగా నకిలీ మందులు తయారు చేస్తూ రైతులను నిలు వునా మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్క రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని పేర్కొన్నారు. జూని యర్ కళాశాలలు ప్రారంభించి నేటికీ 5నెలలు అవుతున్నప్పటికీ పాఠ్య పుస్తకాలు ఇంతవరకు ఇవ్వకపోతే విద్యార్థులు ఎలా చదువుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయలేదని గెస్ట్ ఫ్యాకల్టీని నియమించకపోవడంతో విద్యార్థులు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం చాలా దారుణంగా పడిపోయే పరిస్థితి ఉందని వాపోయారు. కలెక్టర్ స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన గెస్ట్ ఫ్యాకల్టీని నియమించి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి జూనియర్ కళాశాల సమస్యలను తక్షణమే పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఫక్రుదిన్, చంద్ర మోహన్, శ్రీనాథ్, రెడ్డి పవన్ పాల్గొన్నారు.

వైవీయూలో వేమన విగ్రహ మార్పుపై

గరం గరం

ప్రజాశక్తి- కడప అర్బన్

వైవీయూలో వేమన విగ్రహ మార్పుపై విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ అధికారుల మధ్య గరం గరం వాతావరణం నడుస్తుంది. వైవీయూ అధికారులు న్యాక్ పర్యటనకు ముందు యోగివేమన విగ్రహాన్ని యూనివర్సిటీ ముఖ ద్వారం ముందు ప్రతిష్టించారు. వేమన విగ్రహం ఉన్న స్థానంలో సివి రామన్ సైన్స్ బ్లాక్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. దీంతో విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వేమనకు సముచిత స్థానం కల్పించలేదంటూ ఆరోపిస్తూ ఆందోళనకు దిగాయి. పలువురు రాజకీయ నాయకులు ఘాటుగా స్పందించారు. యూనివర్సిటీ అధికారులు మాత్రం వేమనకు తాము సముచిత స్థానం కల్పించామని, యూనివర్సిటీలోకి వస్తేనే కనిపించే వేమన విగ్రహాన్ని యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసి అందరికీ కనిపించే స్థితి కల్పించామని సమర్థించుకుంటూ ఉన్నారు. విగ్రహ మార్పుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామంటూ విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి. దీనిని రాద్ధాంతం చేయవద్దంటూ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్ని ఆందోళన చేసినా విగ్రహాల మార్పుకు అవకాశం కనిపించడం లేదు. న్యాక్ బృందం యూనివర్సిటీకి ఏ గ్రేడ్ ఇచ్చిన ఆనందంలో యూనివర్సిటీ అధికారులు ఉండగా, విగ్రహాల మార్పు పెద్ద తలనొప్పిగా మారింది. చివరికి ఏమవుతుందో వేచి చూడాల్సిందే.

తొలగించిన చోటే ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఉన్న వేమన విగ్రహం తొలగించడం దారుణం, తిరిగి యథాస్థానంలో ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నగర కార్యదర్శి డి. ఎం.ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా నిర్మించిన ప్రధాన గేటు ముందు అతి చిన్న వేమన విగ్రహం ఏర్పాటు చేయటం సమంజసం కాదని తెలిపారు.

మార్పు సరికాదు : టిడిపి

వేమన విగ్రహాన్ని మార్పు చేయడం సరి కాదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు అత్యుత్సాహం తో వ్యవహరించి, విగ్రహాన్ని తొలిగించి మరో చోటకు మార్చడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

విగ్రహాన్ని వెలివేయడం దుర్మార్గం

యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఉన్న వేమన విగ్రహాన్ని తొలగించి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమని ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు గంగాసురేష్, వలరాజు పేర్కొన్నారు. గురువారం వారు వైవీయూ ప్రధాన గేటులో నిరసన తెలియజేశారు. వేమనకు సముచిత స్థానం, గౌరవం ఇవ్వాలని కోరారు.

సముచిత స్థానం : విసి

వైవీయూ వేమన విగ్రహానికి సముచిత స్థానం కల్పించిందని విసి ఆచార్య మునగల సూర్య కళావతి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖద్వారం ముందు వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వేమన ప్రాముఖ్యత పెరిగిందని పేర్కొన్నారు. కళాత్మకంగా నిర్మించిన ముఖద్వార ప్రవేశ ప్రాంతంలో వేమన విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా వేమన విగ్రహ దర్శనీయత పెరిగిందని తెలిపారు

నిత్యావసర సరుకులు పంపిణీ

చింతకొమ్మదిన్నె :మండల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న దుద్యాల కాంతమ్మకు 'మేము సైతం' సంస్థ సభ్యులు గుండ్లకొండరవి, నిత్యావసర సరుకులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిత్యావసర సరుకులు అందించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

కడప : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ జిల్లా అధికారి ఎస్. మునిశంకరయ్య తెలిపారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్ నుంచి ఆయన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార నిమిత్తం 'డయల్ యువర్ విద్యుత్ ఎస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప, ఖాజీపేట, జమ్మలమడుగు, చక్రాయపేట ప్రాంతాల నుంచి వినియోగదారులు సమస్యలుంన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పి. సుబ్రహ్మణ్యం, జి.వి. సుబ్బారావు, జూనియర్ ఇంజనీర్ జి. లావణ్య పాల్గొన్నారు.

అమీర్‌బాష జన్మదిన వేడుకలు

కడప : యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అమీర్ బాషా పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు వై, విష్ణు ప్రీతంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు మాట్లాడుతూ దేశానికి యువత ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య నగర ఉపాధ్యక్షులు మధు రెడ్డి , ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, కారుణ్య కుమార్, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మణి, మైనార్టీ నాయకులు మస్తాన్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకుంటున్న అమీర్‌బాష



ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి కవిత

భ్రూణ హత్యలు చట్ట రీత్యా నేరం

ప్రజాశక్తి- కడప

భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. బుధవారం డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో కడప నగరంలోని జయ నగర్ కాలనీలో ఉన్న యాదవుల రంగమ్మ జిల్లా పరిషత్ ఉన్నత బాలికోనత పాఠశాలలో జడ్జి ఎస్. కవిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన చట్టం, జువెనైల్ జస్టిస్ యాక్ట్ గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్, ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్గి ఉన్నప్పుడే పూర్తి స్థాయిలో న్యాయం పొందగలుగుతామని చెప్పారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సం ప్రదించవచ్చు అన్నారు. అనంతరం పురుషుల కేంద్రకారాగారాన్ని సందర్శించి ఇన్ఫర్మేషన్ కార్డులను ఖైదీలకు అందజేశారు. మంచి నడవడికతో మెలగాలని సూచించారు.

నగరంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి కడప అర్బన్

నగర అభివృద్ధిలో భాగంగా పుట్లంపల్లి సరోజిని నగర్ ప్రాంతంలో కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ గురువారం పర్యటించారు. రైల్వే ఎంటర్ బ్రిడ్జి నుంచి సబ్ జైలు వరకు వెళ్లే మార్గం సుందరీకరణగా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీధుల్లో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయరాదని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా బుట్టల్లో వేయాలన్నారు. ఆయన వెంటనే మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

తెలుగు సూర్యుడు సి.పి.బ్రౌన్ : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్



బ్రౌన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న విసి

వండితుల ద్వారా తాళపత్రాల్లో మగ్గుతున్న సాహిత్యాన్ని శుద్ధప్రతులుగా రాయించి, ముద్రించి తెలుగు భాషా సాహిత్యాల కోసం తన జీతం, జీవితం వెచ్చించిన 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ అని వైవీయూ వి సి మునగల సూర్యకళావతి పేర్కొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో గురువారం సి.పి.బ్రౌన్ 224వ జయంతి నిర్వహించారు. ముందుగా పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని సి.పి.బ్రౌన్, డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సి.కె.సంపత్ కుమార్ విగ్రహాలకు, సమావేశమందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. 'వైఎస్ఆర్.కడప జిల్లా చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ ఉద్యోగరీత్యా మొట్టమొదట అడుగుపెట్టిన స్థలం కడప కావడం విశేషమని చెప్పారు. ఆయన కడప జిల్లా కలెక్టరుకు సహాయకులుగా పనిచేస్తున్నప్పుడే తెలుగు భాషపై పట్టు సం పాదించారన్నారు. మళ్ళీ కడపకు వచ్చినప్పుడు 15 ఎకరాల తోటను, బంగళాను కొని, సుమారు 15 మంది పండితులను పోషించి కడప గడపలోనే ఆయన సాహిత్య యజ్ఞాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు రిజిస్ట్రార్ దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ రిటైర్డ్ ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ , ప్రొద్దుటూరు 1 సర్కిల్ (జిఎస్‌టి) అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రాజంపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల చరిత్రో పన్యాసకులు డాక్టర్ ఐ.ఎల్.ఎన్.చంద్రశేఖరరావు, డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అట్లూరు :ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలందిస్తామని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఉషా రాణి, 104 వాహన వైద్యులు డాక్టర్ నస్రిన్ భాను పేర్కొన్నారు. గురువారం ఎస్. వెంకటాపురంలో ప్రతి ఇంటికీ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సం దర్భంగా గ్రామంలోని పేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా బిపి, షుగర్, థైరాయిడ్, గుండె సం బంధిత, గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో104 ఆపరేషన్స్ ఎక్జిక్యూటివ్ హరిశంకర్, మాణిక్యమ్మ, సిహెచ్‌ఒ ప్రియాంక, ఆశా కార్యకర్తలు రాజమ్మ, మస్తా నమ్మ, రాణమ్మ డేటా ఎంట్రీ ఆపరేటర్ శేఖర్, డ్రైవర్ రామకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై సమగ్ర అవగాహన



మాట్లాడుతున్న ఆర్ఎం మురళీమోహన్

కడప : కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు, ఖాతాదారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ కె. మురళీమోహన్ సూచించారు. బుధవారం కడప నగరంలోని కెనరా బ్యాంకు మెయిన్ బ్రాంచ్ కార్యాలయంలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జనధన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సురక్షిత బ్యాంకింగ్ కార్యకలాపాలను ఏ విధంగా ఖాతాదారులు నిర్వహించాలో వివరించారు. కార్యక్రమంలో దాదాపు 60 మంది ఖాతాదారులు ముఖ్యంగా ఎస్‌హెచ్‌జి మహిళలు, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం. శ్రీకాంత్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఆర్ ఎఎస్‌పిగా కృష్ణారావు

కడప అర్బన్ : ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. 1991లో ఆర్ఎస్ఐగా పోలీసు శాఖలో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి 32 సంవత్సరాలుగా పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. సిఎం సెక్యూరిటీ విభాగం (ఇంటెలిజెన్స్)లో విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగోన్నతిపై కడప ఎఆర్ అదనపు ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి అన్బురాజన్‌ను ఉత్తర్వులు అందుకున్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

- అభివృద్ధి పనుల పరిశీలనలో కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని కలెక్టర్ విజయ్‌రామరాజు హెచ్చరించారు. మోడల్ టౌన్‌కు సంబంధించి 28 రకాల పనులపై స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నాటికి పనులు పూర్తయ్యేలా పనులు చేయాలన్నారు. ముఖ్యంగా నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం అధికారులు ప్రొజెక్టర్, మ్యాప్ ద్వారా పనుల వివరాలను ప్రదర్శించారు. అంతకుమునుపు కలెక్టర్ వంక నిర్మాణ పనులను, ఉలిమెల్ల చెరువు, సిటీ సెంటర్, నగరవనం, క్రీడా మైదానం, ఆర్చి పనులు, బ్రిడ్జి పనులు, రింగ్ రోడ్డు నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, అధికారులు, మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్ పాల్గొన్నారు.



పనుల పరిశీలనలో కలెక్టర్ విజయ్‌రామరాజు

రక్త హీనతలేని సమాజం కోసం పాటుపడాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రక్తహీనతలేని సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఫ్యామిలీ ఫిజిషియన్ కో-ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి చెప్పారు. అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం వేంపల్లె పంచాయతీలోని చింతలమడుగుపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేని సమాజాన్ని నిర్మించేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో దోమలు వృద్ధి చెందవని తెలిపారు. పచ్చి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, బెల్లం, ఎండు ఖర్జూరంలో ఐరన్ ఫోలిక్ ఆసిడ్ పుష్కలంగా ఉంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని కోరారు. భోజనం ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బు నీటితో శుభ్రంగా శాస్త్రీయ పద్ధతిలో కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయం ఎఎన్ఎం అంజనమ్మ, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సులోచన, ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న విశ్వనాథరెడ్డి

కార్తీక వనభోజనానికి ఆహ్వానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కార్తీక వనభోజన మహోత్సవానికి రెడ్డి బంధువులు తరలిరావాలని రెడ్ల వనభోజన సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒంటెద్దు సుధాకర్‌రెడ్డి, వై.మల్లికార్జునరెడ్డి గురువారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఏడేళ్లుగా సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.నాగదస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని మైలవరం జలాశయం ఒడ్డున శ్రీశ్రీశ్రీ గురప్పస్వామి సన్నిధిలో నిర్వహించేందుకు సమ్మతించారన్నారు. ఈనెల 13న కార్తికమాసం ఆదివారం కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. సిబిఐటి విద్యాసంస్థల అధినేత జయచంద్రారెడ్డి 10 బస్సులను ఏర్పాటు చేశారన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు నుంచి ఉదయం ఏడు గంటల నుంచి ఐదు బస్సులు, థర్మల్ కేంద్రం నుంచి ఒక బస్సు, జమ్మలమడుగు నుంచి రెండు బస్సులు బయల్దేరుతాయని వివరించారు. ఈ సందర్భంగా కోలాటం, మైదుకూరు ఉమాకాంత్‌చే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి, ప్రజాకవి యోగివేమారెడ్డి, వీరవనిత నాగమ్మల స్ఫూర్తిని తెలియజేసే కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దిగుబడి చేతికందే సమయానికి తీవ్ర వర్షాలతో ఉల్లి రైతులు నష్టాల పాలయ్యారన్నారు. ఒకవైపు వర్షాలతో ఉల్లిగడ్డలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు కూడా ముందుకు రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. ఇక చేసేదిలేక కొంతమంది రైతులు దుక్కులకు ఉపక్రమించారని, మరికొందరు పొలం గట్లపైన ఉల్లిగడ్డలను వదిలేశారాన్నరు. జిల్లా వ్యాప్తంగా 13వేల ఎకరాల్లో రైతులు ఉల్లి పంటను సాగు చేశారన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దిగుబడి పూర్తిగా పోయిందన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

రిజర్వేషన్లపై పున:పరిశీలించాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పది శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇవ్వడాన్ని పున:పరిశీలించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి రెడ్డయ్య కోరారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత దేశానికి దశదిశ నిర్దేశం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం అన్ని కులాలకు సంబంధించిన రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. దీంతో రిజర్వేషన్లు 50శాతం కంటే ఎక్కువైందని, దీంతో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలే కాకుండా అన్ని కులాల వారు నష్టపోతారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో కేవలం 5శాతం నుంచి 10శాతం మాత్రమే నిజమైన లబ్ధిదారులకు అందుతున్నాయని, మిగిలిన 90శాతం బిసి, ఎస్‌సి, ఎస్‌టిలను అడ్డుపెట్టుకొని వారి పేర్ల మీద అగ్రవర్ణాల వారు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు భారతదేశ భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి నాగయ్య, కడప జిల్లా కన్వీనర్ శంకర్ పాల్గొన్నారు.

గృహ ప్రవేశంలో ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు కడప రోడ్డులో వైసిపి సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రవిశంకర్‌రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని రవిశంకర్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్‌బాబు, జడ్‌పి చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, బి.మఠం ఎంపిపి సి.వీరనారాణరెడ్డి, జడ్‌పిటిసి రామగోవిందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపీ, కడప మేయర్‌తో మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి

శరవేగంగా గృహ నిర్మాణాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డులో జగనన్న లే అవుట్ కాలనీలో జి ప్లస్ త్రి పద్ధతిలో 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇక్కడ మొత్తం 33 బ్లాకులుగా విభజించి పనులను సాగిస్తున్నారు. ఒక్కో బ్లాక్‌లో 48 ప్లాట్లుగా విభజించి లబ్ధిదారులకు అందిస్తున్నారు. ప్రస్తుతం 23 బ్లాకులకు సంబంధించి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 23 బ్లాకులు నిర్మాణ దశలో ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ పేర్కొన్నారు. మొత్తం 1,583 మంది టిడ్కో ఇళ్ల నిర్మాణాలలో లబ్ధిదారులుగా ఉన్నారని, పూర్తి అయిన బ్లాకులకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు సేకరించడంలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు 170 మంది లబ్ధిదారులకు ఒక్క రూపాయి కూడా లేకుండా రిజిస్ట్రేషన్లు చేశామని, మిగిలిన పూర్తయిన బ్లాకులకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అన్ని బ్లాక్‌లకు సంబంధించిన లబ్ధిదారులకు డిసెంబర్ మూడో వారానికి పనులు పూర్తిచేసి ఇవ్వనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అలాగే జగనన్న కాలనీకి సంబంధించి 1,100 మందికి పట్టాలు ఇచ్చామని అందులో బిబిఎల్ 587, బిఎల్ 218, పిబిఎల్ 26, పిసి 14, ఆర్ఎల్ 69, ఆర్‌సి 7 స్టేజీలలో ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అర్బన్ హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు తెలిపారు. ఇప్పటివరకు 4 పూర్తయ్యాయయని తెలిపారు. స్థలం కేటాయించినా ఇళ్ల నిర్మాణాలు చేయలేని పరిస్థితుల్లో ఉన్న లబ్ధిదారులకు సంబంధించిన 85 ఇళ్లను రద్దు చేశామన్నారు. అలాగే కొందరి ప్రయివేట్ కాంట్రాక్టర్లకు లబ్ధిదారులను అనుసంధానించి నిర్మాణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పన పనులు కూడా పూర్తయ్యాయని వివరించారు. **రూరల్ పరిధిలో..** మండల పరిధిలోని ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలు కూడా శరవేగంగా పనులు జరుగుతున్నాయని రూరల్ ఎఇ నాగజ్యోతి తెలిపారు. మండల పరిధిలో మొత్తం 1,109 మందికి పట్టాలు మంజూరు చేశామన్నారు. ఇందులో 173 ఇళ్లకు సంబంధించిన పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. చిలమకూరు-1లో 142 మంది కట్టాల్సి ఉండగా, అందులో 23 పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి పలు దశల్లో ఉన్నాయన్నారు. చిలమకూరు-1లో 142 మందికి పట్టాలు ఇవ్వగా, అందులో 23 పూర్తి కాగా మిగిలినవి నిర్మాణాల్లో ఉన్నాయి. అలాగే చిలమకూరు-2 లో 172 గానూ12, చిన్నదండ్లూరులో 32కుగాను 1, చిర్రాజుపల్లెలో 46కు గానూ 16, హనుమనగుత్తిలో 50కి గానూ 6, ఇల్లూరు 27కు 5, కలమల్ల-1లో 95కుగానూ 0, కలమల్ల-2లో 38కి 8, మాలెపాడులో 47కు 16, నిడుజివ్వి 73కు గానూ 6, పెదనపాడులో 30కి 5, పొట్లదుర్తి 214కు 18, తుమ్మలపల్లి 63కు 16 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని ఎఇ నాగజ్యోతి వివరించారు.



మునిసిపల్ కమిషనర్ జగన్నాథ్



జగనన్న లే అవుట్



టిడ్కో ఇల్లు



హౌసింగ్ ఎఇ నాగజ్యోతి

సామాజిక న్యాయంపై గొప్పలు చెప్పడం శోచనీయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

సామాజిక న్యాయంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పడం శోచనీయమని టిడిపి ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రారెడ్డి (బిటెక్ రవి) పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోనే సామాజిక న్యాయం జరగలేదని ఆరోపించారు. రిజర్వేషన్ ప్రకారం పదవులు పొందాల్సిన ఎస్‌టి, ఎస్‌సి ప్రజలు పదవులు పొందలేక పోయారని తెలిపారు. విమర్శించారు. సామాజిక న్యాయం పాటించి హోంమంత్రి పదవి ఎస్‌సిలకు ఇచ్చామని డబ్బా కొట్టుకోవడం గర్హనీయమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన వారికి అవకాశం ఇవ్వకుండా భయపెట్టి సెలవులపై వెళ్లేలా చేసి ఇతరులకు పదవులు కట్టబెట్టారని ఆరోపించారు. సోషల్ మీడియలో నాభార్య పేరు మీద బీమా వచ్చిందని వైసిపి నాయకులు ప్రచారం చేశారన్నారు. ఆ సొమ్ము ఇంతవరకు ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. జడ్‌పిటిసి బాధ్యత తీసుకొని రైతులకు బీమా డబ్బులు ఇప్పించాలని కోరారు. వేంపల్లెలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో కూడా వైసిపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వేంపల్లెను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎంపీ చెప్పడాన్ని తాము కూడా స్వాగతిస్తామని పేర్కొన్నారు. పాపాఘ్ని నదిలో నీరు ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వేంపల్లెలో ఒక ప్యాక్టరీను ఏర్పాటు చేయాలని జడ్‌పిటిసి, ఎంపీని కోరుతున్నామన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

'గ్రామీణ వికాసానికి పెద్దపీట'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి గ్రామీణ వికాసానికి ప్రాధాన్యతనిచ్చారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోపవరం పంచాయతీ పరిధి ఎస్‌సి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలు ఏవైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తూ.. పట్టణంలో మురుగు నీటి వ్యవస్థ, మంచినీరు, విద్యుద్దీపాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు గద్దె మోషే, ఉప సర్పంచు రాఘవేంద్రారెడ్డి, ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ సర్పంచు దేవిశ్రీ ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

15న కూరగాయల మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం

ప్రొద్దుటూరు : వినియోగదారుల సౌకర్యార్థం ఈ నెల 15న ఉదయం 10గంటలకు కూరగాయల మార్కెట్ నిర్మాణానికి స్థానిక శివాలయం ఎదురుగా శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్యక్రమానికి మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఉపముఖ్యమంత్రి అంజద్‌బాషా, పర్యాటక శాఖామంత్రి రోజా, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమ అనంతరం భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఇదే తన ఆహ్వానంగా మన్నించి హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

మైలవరం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నకొమెర్ల సచివాలయ పరిధిలోని సి.కొత్తపల్లి గ్రామంలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటిని పరిష్కరించేలా అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడారు. చిన్న కొమెర్ల సర్పంచు జగదీశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివగురివిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకుడు విష్ణు వర్ధన్‌రెడ్డి, చరిత్ర బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



మైలవరం: సమస్యలు వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : కమిషనర్



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రమణయ్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

క్రీడలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతాయని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన పాటల పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభను చూపాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల బాల్ రెడ్డి, ధర్మపత్ని నరాల వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం ఈ ఆటల పోటీలను మొదటిసారి తమ సంస్థ తరపున పట్టణంలో వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. యూత్ క్రికెట్ క్లబ్ వారి సహకారం కూడా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కల్పన, అమరావతి శ్రీనివాసులు, రాజా, సాయి, మాధవ, కోనేటి ఓబుల్‌రెడ్డి, రాం బాబు, యూత్ క్లబ్ నిర్వాహకుడు నరేష్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. విజేతలకు ఈనెల 14న బహుమతులు అందజేయనున్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి - కొండాపురం

ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి పెట్టాలని ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. కొండాపురం పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన సాధారణ తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫ్యాక్షన్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించాలన్నారు. అసాంఘిక శక్తులను అణచివేయాలని ఆదేశించారు. ప్రజలతో సోదర భావంతో మెలగాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన వారితో గౌరవంగా మాట్లాడాలని చర్చించారు. కేసులకు సంబంధించి రికార్డులను భద్రంగా ఉంచుకోవాలన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. సిఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.



స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

నడవలేనివారికి ఇంటి వద్దే వైద్యం

చాపాడు : నడవలేని రోగులకు వారి ఇంటి వద్దే వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్యాధికారి నాగరాజు పేర్కొన్నారు. అల్లాడుపల్లెలో గురువారం నిర్వహించిన 104 వైద్య సేవలు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది చూడాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్, హెచ్ఇఒ ప్రసాద్, వైద్యాధి కారులు వాసంతి, ఎల్ వీరేంద్ర, సిహెచ్ఒ రాముడు, పర్యవేక్షకులు రమేష్, ఎఎన్ఎం అంజనమ్మ పాల్గొన్నారు. సోమాపురంలో డాక్టర్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించగా, సూపర్‌వైజర్ సరస్వతి, ఎంఎల్‌హెచ్ పి.రత్నాలు, ఎఎన్ఎం రెడ్డి కుమారి పాల్గొన్నారు.

క్రీడల్లో 'బీరం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఖాజీపేట

కడప డిఎస్ఎ ఆధ్వర్యంలో మున్సిపల్ మైదానం ఆవరణలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ జిల్లా స్థాయి క్రీడల్లో బీరం శ్రీధర్‌రెడ్డి విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. బ్యాడ్మింటన్ అండర్-14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎన్.సుదీప్‌రెడ్డి జిల్లాస్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. చదరంగం అండర్-17 విభాగంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న పి.కేదార్నాథ్ జిల్లాస్థాయిలో నాలుగవ స్థానం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.ఓబుల్‌రెడ్డి ఆరవ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కడప యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీనియర్ ఖోఖో క్రీడల్లో పదవ తరగతి విద్యార్థులు ఎం.కీర్తిరెడ్డి, ఎం.భవిత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజేతలుగా జిల్లా పేరును నిలపాలని ఆశీర్వదించారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పవన్, చెన్నయ్య, రమేష్, ఉమామహేశ్వరిని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

అక్రమ కేసులు బనాయించడం దారుణం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని వాజ్‌పేయి నగర్‌లో మాదిగలపై రెవెన్యూ అధికారులు ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం దారుణమని ఎంఆర్‌పిఎస్ జిల్లా కో-కన్వీనర్ ఇల్లూరి శివశంకర మాదిగ, ఎంఎస్‌పి నాయకుడు గడ్డం నరసింహులు మాదిగ, విద్యార్థి యువజన నాయకుడు ఓబులేస్ పేర్కొన్నారు. న్యాయం చేయమని అడుగుతే తమ విధులకు ఆటంకం కలిగించారని పేదలను అరెస్ట్ చేయడాన్ని వారు గురువారం ఖండించారు. ఆ మేరకు తహశీల్దార్ నజీర్ అహ్మద్‌కు వినతిపత్రాన్నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేకాడితే గాని డొక్కాడని నలుగురిపై ఉన్న తప్పుడు కేసులను వెంటనే ఎత్తేయాలన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు కలుగజేసుకుని న్యాయం చేయాలని కోరారు.



వినతిపత్రాన్నిస్తున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

తరగతి గదులకు భూమిపూజ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.72 లక్షలతో నాడు-నేడు నిధులతో 6 అదనపు గదులు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ పి.పీరయ్య, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తరగతి గదులు తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి చెమికల రమాదేవి, కో-ఆప్షన్ కె.అజంతుల్లా, వైసిపి నాయకులు మాధవరెడ్డి, లక్ష్మీరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న స్కూల్ కమిటీ చైర్మన్

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో గురువారం స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని 34 మంది విద్యార్థులు స్కాబిస్ వ్యాధితో బాధప డుతుం డగా వారికి వైద్య సేవలు అందించారు. 19 మంది విద్యార్థులు జలుబు, దగ్గు, జ్వరం సాధారణ వ్యా ధులతో బాధ పడు తుండగా వారికి వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎక్కువమంది పిల్లలలో స్కాబిస్ వ్యాధిని గుర్తించడం వల్ల వారికి హాస్టల్లో ఉన్న అందరి విద్యార్థులను ఒకేసారి పెర్మథ్రిన్ ఆయింట్మెంట్ వాడమని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పూజ, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, వెంకటసుబ్బయ్య, ఎఎన్ఎం జోత్స్న, ఆశ వర్కర్ రంగనాయకమ్మ, పాఠశాల స్టాఫ్‌నర్స్ సుధీర్ పాల్గొన్నారు.

సిపి బ్రౌన్ కృషి ఆదర్శం, అజరామరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సిపి బ్రౌన్ చేసిన కృషికి తెలుగుజాతి రుణపడి ఉందని, ఆయన కృషి అజరామరం.. ఆదర్శనీయమని ప్రముఖ రచయిత, తెలుగు భాషోపాధ్యాయుడు డి.కె. చదువులబాబు పేర్కొన్నారు. కొత్తపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సిపి బ్రౌన్ జయంతిని నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హిమజాత మాట్లాడారు. గురప్ప, ఒంటేరు రమాదేవి, కృష్ణమాధవీలత, పద్మావతి, శాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : ఆంగ్లేయుడైనా సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు, తెలుగు సూరీడని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి పేర్కొన్నారు. సిపి బ్రౌన్ 224వ జయంతి సందర్భంగా గురువారం వేంపల్లెలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి తులసిరెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ నరసింహారెడ్డి, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.



సిపిబ్రౌన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

15 నుంచి కుష్టు వ్యాధిపై సర్వే

ఎర్రగుంట్ల : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో ఈనెల 15 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు సర్వే ఉంటుందని నోడల్ ఆఫీసర్ ఓబులేస్ తెలిపారు.